నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 28 నవంబర్ 2025
పేజీలు 8





# మదనపల్లికు మహర్దశ






**చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లె జిల్లాగా ఆవిర్భావం**

2లో.

- ఆహ్లాదకరమైన వాతావరణం ఈ ప్రాంత ప్రత్యేకత
- హార్సిలీహిల్స్,రిషివ్యాలీ,బీటీ కళాశాలల విశిష్టత - చేనేత పట్టుచీరలకు పుట్టినిల్లు
- నాడు హామీ, ఇచ్చి నేడు అమలుపరిచిన సీఎం చంద్రబాబు నాయుడు
- ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి అన్ని సానుకూలతలే







## రాయచోటి వద్దు, కడప ముద్దు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** రాయచోటి వద్దు కడప ముద్దు అంటూ కడప జిల్లా రెవెన్యూ ఆఫీసర్ విశ్వేశ్వర నాయుడుకు సిద్ధవటం ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప పట్టణానికి దగ్గర ఉన్నటువంటి మండలం సిద్ధవటం మండలం అని సదరు సిద్దోటం మండలాన్ని తీసుకొని పోయి రాయచోటి హెడ్ క్వార్టర్‌లో కలపడం అనేది చాలా ఇబ్బందికరమైన విషయం అని,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఒక కలెక్టర్ ఆఫీస్‌కు పోవాలన్న, ఎస్పీని కలవాలన్న 80 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వస్తుందని, ప్రజల ఇబ్బందులను గమనించాలని, అందుకే గురువారం సాయంత్రం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకి తమ సమస్యలను ఇబ్బందులను తెలియజేశామని, ఇందుకు డిఆర్వో స్పందించి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, సిద్ధవటం సింగల్ విండో




మిగతా 2లో

## టీడీపీ గెలుపు మనందరి బాధ్యత



- * కలసికట్టుగా పనిచేస్తే టిడిపికి తిరుగులేదు,,
- * అట్టహాసంగా మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకారం,,,
- * ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు,పరిశీలకులు చిట్టి బాబు
- * నియోజకవర్గంలో టిడిపి ఇంచార్జ్ ఆధ్వర్యంలోనే ముందుకు

**రాజంపేట,మేజర్ న్యూస్ :**కలసికట్టుగా పనిచేస్తే రాజంపేట నియోజకవర్గం లో అన్ని మండలాలలోనూ టిడిపికి తిరుగుండదని, కార్యకర్తల బలం సంపూర్ణంగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని,

మిగతా 2లో



సూర్య www.suryaa.com



# క్రీడల్లో రాణించి మదనపల్లి కీర్తి ప్రతిష్టలను పెంచాలి

## - క్రీడాకారులకు డాక్టర్ ఎన్.సేతు,డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి సూచన

## - ఘనంగా ప్రారంభమైన ప్రీమియర్ లీగ్ క్రికెట్ సీజన్-2



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** క్రీడల్లో మెరుగ్గా రాణిస్తే జాతీయ స్థాయికి ఆడొచ్చునని విజయభారతి విద్యాసంస్థ కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.సేతు,శాంతరామ్ హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డిలు క్రీడాకారులకు సూచించారు.గురువారం మదనపల్లి పట్టణం,జిఆర్టి పాఠశాల మైదానం నందు క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-2ను సేతు,డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,ప్రిన్సిపాల్ నిశ్చితా సేతు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ మ్యాచ్‌లకు నరి బాబాయ్,సాయి శేఖర్ రెడ్డిలు అంపైర్లుగా వ్యవహరించారు.మొత్తం ఏడు జట్లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా డాక్టర్ అజంతుల్లా ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసికంగా,శారీరకంగా ఉల్లాసాన్నిస్తాయన్నారు. చదువుతోపాటు తరచూ క్రీడల్లో పాల్గొనాలన్నారు.విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విజయభారతి విద్యాసంస్థ అధినేత డాక్టర్ సేతు,ప్రిన్సిపాల్ నిశ్చిత సేతుల సహకారం అభినందనీయమన్నారు.అనంతరం డాక్టర్ సేతు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను స్ఫూర్తితో ఆడాలన్నారు.క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ఈ వయసు నుండి శ్రద్ధపెట్టి ఆడితే భవిష్యత్తులో దేశానికి ఆడే అవకాశం వస్తుందన్నారు.చదువు అయినా,క్రీడలైన దృష్టి పెడితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు.క్రీడల్లో అద్భుతంగా రాణించి మదనపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచాలన్నారు.పిలిచిన వెంటనే వచ్చి క్రీడాకారులను ప్రోత్సహించిన డాక్టర్ పవన్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వైద్య రంగంలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అబూబకర్ సిద్ధిక్,రమేష్,మహబూబ్,షఫీ,మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపు మనందరి బాధ్యత



(మొదటి పేజీ తరువాయి) అటువంటి పార్టీ రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రాజంపేట పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన ఆరు మండలాల మరియు రాజంపేట మున్సిపాలిటీ పార్టీ రథసారథులు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసారు.స్థానిక ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా పార్టీ మండల అధ్యక్షులు ప్రమాణ స్వీకార మహోత్సవం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని ఆయన సూచించారు.పార్టీ కష్టపడిన వారిని తప్పకుండా గుర్తిస్తుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చూసుకుంటారని, కార్యకర్తల సంక్షేమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ చూసుకుంటారని, రాజంపేట నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తాను తీసుకుంటానని, మండలంలో నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు అండగా నిలవాలని, అందరం కలిసి పని చేస్తే రాజంపేట నియోజకవర్గం లో రాబోయే స్థానిక ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలలో కూడా తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన మండల రథసారథులు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ప్రమాణం చేసి అనంతరం చమర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం పలువురు నాయకులు.చమర్తి జగన్ మోహన్ రాజు కి ఘనంగా సత్కరించారు.

### నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాలతో పని చేయాలి: రాజంపేట టిడిపి అబ్జర్వర్ చిట్టిబాబు

రాజంపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోదాలో ఉన్న, జిల్లా హోదాలో ఉన్న, మండల హోదాలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడు టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలోనే పనిచేయాలని, ఇది అధిష్టానం నుండి వచ్చిన ఆదేశాలు అని, అందరూ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ ఆధ్వర్యంలో పనిచేసే ప్రతి ఒక్కరిపై టిడిపి అధినేత చంద్రబాబు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని, ఎటువంటి సమస్యలు ఉన్న ఇన్చార్జి దృష్టికి తీసుకువస్తూ పరిష్కరించుకోవచ్చని, అలాగే మండలాలలో ఎటువంటి గ్రూపులు లేకుండా కలిసిమెలిసిగా పనిచేసి తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సభ్యులు,పార్లమెంట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇన్చార్జ్ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ వివిధ రకాల అనుబంధ సంఘాల అధ్యక్షులు పలువురు పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మదనపల్లికు మహర్దశ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లి నూతన జిల్లాల ఆవిర్భవించింది.ఈ ప్రాంత వాసుల దశాబ్దాలు కల నెరవేరింది.ఆహ్లాదకరమైన వాతావరణానికి ఈ ప్రాంతం ప్రసిద్ధిగాంచింది.గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగింది.అందులో మదనపల్లి జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టారు.అయినప్పటికీ వైసిపీ ప్రభుత్వం మదనపల్లి జిల్లాగా ప్రకటించలేదు.దీంతో 2024 ఎన్నికలకు ముందు ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర,మినీ మహానాడు,మదనపల్లి పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సైతం మదనపల్లి జిల్లా కోసం అసెంబ్లీలో గళం వినిపించారు.

### మదనపల్లి చారిత్రక నేపథ్యం

100 సంవత్సరాలు చరిత్ర కలిగిన మదనపల్లెను ఒకప్పుడు విజయనగర పాలేగార్లయిన బసన్న,మాదెన్నలచే పాలింపబడినట్లు తెలుస్తోంది.వీరి పేర్ల మీద ఇక్కడ రెండు కొండలున్నాయి,ఒకటి మాదెన్న కొండ,రెండవది బాసినికొండ.బహుశా మాదెన్న పేరుమీదే ఈ పట్టణానికి మదనపల్లె పేరు వచ్చినట్లు తెలుస్తోంది.ఇంకో కథనం ప్రకారం,ఈ పట్టణానికి మర్యాదరామన్న పురం అనే పేరు ఉండేదని,రానురాను అది మదనపల్లెగా రూపాంతరం చెందినట్లుగా చెబుతారు.అలాగే ఒకానొకప్పుడు అరేబియాలోని మదీనా నగరం నుండి కొందరు ధార్మిక వేత్తలు వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని,వారి పేరున మదీనావారి పల్లె అనే పేరు ఉండేదని,తరువాత రూపాంతరం చెంది అది మదనపల్లెగా స్థిరపడిందని చెబుతారు.907 %-% 955, మధ్యన యాదవనాయకులు,హొయసలులు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించే సమయంలో ఈ పట్టణం వారి ఆధీనంలో ఉండేది.ఆ తరువాత 1565లో గోల్కొండ నవాబు ఆధీనంలో వెళ్ళింది.1713లో కడప నవాబైన అబ్దుల్ నబి ఖాన్ మదనపల్లెని తన ఆధీనంలో తీసుకున్నాడు.ఆ తరువాతి కాలంలో ఇది బ్రిటిష్ వారి ఆధీనంలో వెళ్ళింది.సబ్-కలెక్టర్ బంగళా,కోర్టు,మొదలగు కట్టడాలు నేటికీ కానవస్తాయి.సర్ థామస్ మన్రో కడప యొక్క మొదటి కలెక్టరు.ఇతని కాలంలో ఇక్కడ కలెక్టరు బంగళా నిర్మించారు.1850లో మదనపల్లె సబ్ డివిజనుగా ఏర్పడింది.ఎఫ్.బి.మనోలె మొదటి సబ్-కలెక్టరుగా వ్యవహరించారు.

### ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లెకి ప్రత్యేక గుర్తింపు

జిల్లాల పునర్విభజనకు ముందు మదనపల్లి పట్టణం,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భాగంగా ఉండేది.క్రమ క్రమంగా అభివృద్ధి చెందుతూ గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందింది.వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి సాధించింది.మదనపల్లి పట్టణంలో బిటి కళాశాల,సబ్ కలెక్టర్ కార్యాలయం,డీఎస్పీ కార్యాలయం ఎంతో పురాతనమైనవి.అంతేకాకుండా సిల్క్ టౌనుగా అభివృద్ధి చెందిన నీరుగట్టువారిపల్లి పట్టు చీరలకు ఎంతో ప్రసిద్ధిగాంచింది.ఈ పట్టు చీరలు దేశంలోని నలుమూలలకు ఎగుమతి అవుతుంటాయి.

### మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పట్టణం

మదనపల్లె పట్టణంలో హిందూ,ముస్లింలు,క్రైస్తవులు అధిక సంఖ్యలో జీవిస్తున్నారు.అన్ని మతాల పర్వదినాలను ఐకమత్యంతో జరుపుకుని మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేలుగా పని చేసి మదనపల్లి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పాలనలో మదనపల్లి జిల్లాగా ఆవిర్భవించడం సరికొత్త అధ్యాయంగా చెప్పవచ్చు.

### మదనపల్లి జిల్లాపై గళం విప్పిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి జిల్లాపై గత వైసిపి ప్రభుత్వం మాట తప్పితే,ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాట నిలుపుకుంది.ఎంతో ఘన చరిత్ర కలిగిన మదనపల్లి జిల్లా కావాలని ఇక్కడ ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉండేది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మదనపల్లె జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సుమారు 650 రోజులు పాటు ఉద్యమాలు నిర్వహించారు.అందులో తెలుగుదేశం పార్టీ సైతం భాగస్వామిగా ఉంది.ఉద్యమాన్ని అణచివేసేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అనేక అక్రమ కేసులు బనాయించింది.2024 ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీలో చేరారు.మైనార్టీ కోటాలో ఆయనకే అధిష్టానం టికెట్ కేటాయించింది.మదనపల్లె ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించారు.అదేవిధంగా మదనపల్లి ప్రజల ఆకాంక్ష అయిన జిల్లా కోసం ముఖ్యమంత్రి చంద్రబాబును అనేకసార్లు కలిసి ఆవశ్యకతను తెలియజేశారు.ప్రతి అసెంబ్లీ సమావేశాలను మదనపల్లి జిల్లా కోసం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.మదనపల్లి తమిళనాడులోని చెన్నై,కర్ణాటకలోని బెంగళూరు నగరాలకు సమీపంలో ఉండడం,జిల్లాగా ఆవిర్భవించడంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మదనపల్లికి సమీపంలోని హార్స్లీహిల్స్ ఈ ప్రాంతానికి అతి పెద్దవరం,ఇక్కడి అందాలను ఆస్వాదించడానికి దేశం నలుమూలల నుండి ప్రముఖులు విచ్చేస్తుంటారు.దేశానికే తలమానికమైన ఆరోగ్యవరం మెడికల్ సెంటరుకు మరో గొప్ప విశిష్టత ఉంది.ఎన్నో ఏళ్లుగా జిల్లా కోసం వేచి చూసిన ఇక్కడి ప్రజల కల నెరవేరడంతో సర్వత్ర హర్షాతిరేకలు వ్యక్తం అవుతున్నాయి.పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.థాంక్యూ సీఎం సార్,థాంక్యూ డిప్యూటీ సీఎం సార్, థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు.ఏపీలో కొత్త జిల్లాల ఆర్భవించిన మదనపల్లె అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని ఆశిద్దాం.

# రాయచోటి వద్దు, కడప ముద్దు



(మొదటి పేజీ తరువాయి)అధ్యక్షులు దారపునేని దశరథ రామా నాయుడు, నిత్యపూజ స్వామిదేవస్థానం చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, జోహార్ భాష, మాజీ సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, శనివారపు మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ ఆర్ నర్సింహారెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ నాయుడు, జంగాలపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, మాసుపల్లె భూతి ఇంచార్జ్ శేఖర్ రెడ్డి , బత్తిన వెంకటయ్య, తదితరులు కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లిని కొత్త జిల్లాగా ఏర్పాటు మంచిదే : రైతు సంఘ నాయకులు జతిన్



**చిట్వేలి మేజర్ న్యూస్:** మదనపల్లి జిల్లా కేంద్రంగాచేయాలనేతటువంటి నిర్ణయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. మంచిదేకానీ రాజంపేట జిల్లా గురించి ఎక్కడ ప్రస్తావించలేదు. అందువలన ఒకవేళ రాజంపేట జిల్లా కేంద్రం చేయలేని పక్షంలో, రైల్వే కోడూరు ,నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని రైతు సంఘనాయకుడు మలిశెట్టి జతిన్ ,ప్రభుత్వం కి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం, ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు తిరుపతి తో అనుబంధం కలిగి ఉంది. వైద్య పరంగాను విద్యాపరంగానూ ఆర్థిక లావాదేవీల ప్రకారం బంధుత్వం పరంగాను ఎన్నో విధాలుగా తిరుపతి జిల్లాతో రైల్వేకోడూరు నియోజకవర్గానికి మంచి సంబంధాలు ఉన్నాయి. కాబట్టి మన ప్రభుత్వం ఆలోచించి పెద్దల నిర్ణయాన్ని తీసుకుని మరిరైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని జతిన్ ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. అని ఆయన వెల్లడించారు. రాజకీయాల కన్నా ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా జిల్లాలు ఏర్పాటు చేస్తారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అన్నారు. రాజంపేట జిల్లాగా ప్రకటిస్తే మంచిదేనని అలాకాని వెడల రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రత్యేకంగా నివేదిక తెప్పించుకొని ప్రజల మనసు నొప్పించకుండా జిల్లాల ప్రక్రియ పై ప్రత్యేక చొరవ చూపాలని కూడా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఆయన వెల్లడించారు.




## జిల్లా కల సాకారమైన వేళ ఎమ్మెల్యే జహాకి ఘనస్వాగతం

**- కాశీరావుపేట నుండి తెలుగు తమ్ముళ్ల భారీ ర్యాలీ**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించిన అనంతరం విజయవాడ నుంచి తిరుపతి మీదుగా మదనపల్లికి వచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు నియోజవర్గ తెలుగు తమ్ముళ్లు కాశీరావుపేట వద్ద ఘన స్వాగతం పలికారు. 2021 నుండి మదనపల్లి జిల్లా సాధన సమితి పేరుతో రామసముద్రం నుండి గుర్రంకొండ వరకు పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుండి మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు విస్మరించబోనని మదనపల్లి ప్రజలకు హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మదనపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇవ్వడం,ఆశలు పెంచుకున్న నియోజకవర్గ ప్రజల కోసం అసెంబ్లీలో మదనపల్లిని జిల్లాగా ప్రకటించాలని పలుమార్లు అభ్యర్థించారు.మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా హుటాహుటిన విజయవాడ తరలివెళ్లారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,యువనేత లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటన వెలువడింది.విజయవాడ నుంచి నేడు మదనపల్లికి చేరుకున్న ఎమ్మెల్యే షాజహాన్ భాషకు తెలుగు తమ్ముళ్లు అశేష జనావాహినితో అపూర్వ స్వాగతం పలికారు.మేళతాళాలు మంగళ వాయిద్యాలతో పెద్ద ఎత్తున సందడి చేశారు.మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించడంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని తెలుగు తమ్ముళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాశిరావుపేట నుండి ప్రారంభమైన ర్యాలీ సిటిఎం,ఆరోగ్యవరం,తట్టివారి పల్లి మీదుగా బాలాజీ కాలనీ,ఎస్టేట్,ఆర్టీసీ బస్టాండ్ మీదుగా టౌన్ బ్యాంక్ సర్కిల్,బెంగళూరు బస్టాండుకు చేరుకున్నారు.అనంతరం బెంగళూరు బస్టాండులో జరిగిన చంద్రబాబుకు ధన్యవాద సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు.

## 4న మండల సర్వసభ్య సమావేశం



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** డిసెంబర్ 4వ తేదీ గురువారము సంబేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సభా కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ అజెండా ప్రకారం తమకు సంబంధించిన అంశాలపై పూర్తినివేదికతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయం, ఉపాధి హామీ ,విద్యుత్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు రవాణా శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సిరి కల్చర్ ,హార్టికల్చర్, రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణం ,త్రాగునీరు పారిశుద్ధ్యం, పంచాయతీరాజ్ తదితర శాఖలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తప్పక సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## ఏబిసి ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతన సినిమాకి శ్రీకారం

**- చలనచిత్ర రంగానికి నటీనటులను పరిచయం చేయడమే ఆశయం**

**- చిత్ర నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి - దర్శకులు మణికంఠ రాజేంద్ర బాబు వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏబిసి ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతన చలనచిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.గురువారం పట్టణంలోని శ్రీయోగ భోగేశ్వర స్వామి దేవాలయం నందు పూజ కార్యక్రమాలు నిర్వహించి చిత్ర నిర్మాణానికి సన్నాహాలు మొదలు పెట్టారు.ఈ చిత్రం ద్వారా మదనపల్లి పట్టణంలో ప్రతిభ కలిగిన కళాకారులను చలనచిత్ర రంగానికి పరిచయం చేయనున్నామని చిత్ర నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,దర్శకులు మణికంఠ రాజేంద్ర బాబులు తెలిపారు.నటనలో ప్రతిభ కలిగిన ఎంతోమంది కళాకారులు అవకాశాలు లేక,రాక దూరంగా ఉన్నారని అలాంటి వారిని గుర్తించి చలనచిత్ర రంగానికి పరిచయం చేయడమే తమ ఆశయమని వారు తెలిపారు.భారతీయ సంస్కృతిలో ఎంతో గొప్పచరిత్ర కలిగిన వసుదైక కుటుంబ వ్యవస్థ నేడు విచ్ఛిన్నం అవుతున్న తరుణంలో ప్రొడక్షన్ టు చిత్రం ద్వారా మంచి సందేశం సమాజానికి పంపుతామన్నారు.కుటుంబ సభ్యులంతా కలిసి చూసే చిత్రంగా ఇది ఒక తీపి జ్ఞాపకంగా ప్రతి కుటుంబంలోను నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈశ్వరుడు ఆశీస్సులు,ప్రేక్షక దేవుళ్ల ఆదరణతో ఏబిసి ప్రొడక్షన్ ఆధ్వర్యంలో రెండవ చిత్రం నిర్విఘ్నంగా పూర్తి చేస్తామన్నారు.ఈ చిత్రంలో నూతన నటీనటులను పరిచయం చేస్తున్నట్లు వారు వెల్లడించారు.





## ఒంటిమిట్ట అభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది

**-నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన చమర్తి**



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, మొన్నటి జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు ఆదరించినట్లుగానే రాబోయే అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.గురువారం ఒంటిమిట్ట మండలం నందు తెలుగు తమ్ముళ్ళతో కలిసి అట్టహాసంగా నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని చమర్తి జగన్మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆనాడు కీర్తిశేషులు ఎన్టీ రామారావు 1983లో పార్టీ స్థాపించినప్పుడు సమాజమే దేవాలయం పార్టీకి కార్యకర్తలే బలం అనే నినాదంతో పార్టీని స్థాపించారు. నేడు అదే స్ఫూర్తితో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని అలాగే ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంతేకాకుండా రాజంపేట నియోజకవర్గంలో 6 మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహా రెడ్డి, జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కరెంటు రమణ, బొబ్బిలి రాయుడు, ఏ వెంకటసుబ్బయ్య, కే సుబ్బరాయుడు,సాలాబాద్ బుజ్జి, ఎంవి రమణ, టి ఈశ్వరయ్య, జి శ్రీనివాసరెడ్డి, మౌలాలి, నరసింహులు, సురేష్ రాజు, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఓసూరి కిరణ్ కుమార్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మదనపల్లి పట్టణానికి చెందిన ఓసూరి కిరణ్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు బిజెపి కిసాన్మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురు పాటి కుమార్ స్వామి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఓసూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని,నిజాయితీగా పనిచేస్తే పదవులు వాటి అంతట అవే లభిస్తాయని,ఇందుకు తానే నిదర్శనమన్నారు.తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి శ్రీమధుకర్,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సుబ్బరాజు,విజయ్ శంకర్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుల కోలా ఆనంద్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి సురేంద్రనాథ్ రెడ్డి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు. రైతు అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి,రైతు బలం,దేశ బలంఅన్నదాతల గౌరవం,వ్యవసాయ పురోగతి ధ్యేయంగా రైతులకు శిక్షణ,మార్కెట్ యాక్సెస్,ఎగుమతి అవకాశాలు,ఆధునిక సాంకేతిక వ్యవసాయం, సహకార వ్యవస్థ బలోపేతానికిఅంకితభావంతో కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రైతుల సమస్యల పరిష్కారానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి ఆధ్వర్యంలో అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## హ్యాపీజర్నీ చిత్రం హీరో హరిహరన్ నటన అద్భుతం

**- డాక్టర్ మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతుల ప్రశంసలు**

**- యువ కథానాయకుడికి ఘన సన్మానం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** హ్యాపీజర్నీ చలన చిత్రం కథానాయకుడు హరిహరన్ని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు.ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని ఘనవిజయం సాధించాలని ఆశీర్వదించారు.గురువారం మదనపల్లి పట్టణంలో సినిమా హీరో హరిహరన్ను వారి స్వగృహానికి ఆహ్వానించి శాలువా,జ్ఞాపికతో సన్మానించి,మదనపల్లి పేరు ప్రఖ్యాతలను ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.మదనపల్లెని జిల్లాగా ప్రకటించిన పరిస్థితులలో మదనపల్లికి చెందిన హీరో చలనచిత్రం రాష్ట్ర వ్యాప్తంగా 160 థియేటర్లలో విడుదల కావడంపై హర్షం వ్యక్తం చేశారు.అలాగే బుధవారం మదనపల్లి పట్టణంలో మదనపల్లెకు చెందిన సినిమా కథానాయకుడు హ్యాపీ జర్నీ సినిమాను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.మొదటి సినిమాలోనే అద్భుత ప్రతిభతో నటించి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోవడం జరిగిందన్నారు.యువతకు స్ఫూర్తినిస్తూ మంచి సందేశాత్మక చిత్రంగా హ్యాపీ జర్నీ సినిమా అద్భుత విజయం సాధిస్తుందన్నారు.తాము కూడా ఆవేదన,కనువిప్పు అనే రెండు లఘు చిత్రాలు తీయడం జరిగిందని గుర్తు చేశారు.వీటి ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని పంపించామని తెలిపారు.మదనపల్లికి చెందిన యువ కథానాయకుడు సినిమాలో విభిన్న పాత్రలలో తన ప్రతిభను రక్తి కట్టించారని,యువత వ్యసనాలకు బానిస అవుతున్న పరిస్థితులలో పర్యవసానాలుపై ఈ చిత్రం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.అనంతరం హ్యాపీ జర్నీ చిత్రం కథానాయకుడు హరిహరన్ మాట్లాడుతూ మీలాంటి పెద్దల ఆశీస్సులతో మరిన్ని చిత్రాలలో తాను నటించి మదనపల్లెకు,మదనపల్లి జిల్లాకు మంచిపేరు తీసుకురావడానికి గట్టి ప్రయత్నం చేస్తానన్నారు.అలాగే తన చిత్రం విడుదలైన సమయంలోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు కావడం మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ధనలక్ష్మి మాట్లాడుతూ దశాబ్దాల విరామం అనంతరం తాను చూసిన మొదటి సినిమా హ్యాపీ జర్నీ అన్నారు.ఎంతో చక్కగా హీరో మరియు చిత్రంలోని నటీనటులు నటన ప్రతిభ అద్భుతమన్నారు.మరిన్ని చిత్రాలలో రాణించి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వివేకానంద ఆశయం ఫౌండేషన్ వార్షికోత్సవ సర్టిఫికెట్లను అధ్యక్షులు భానుప్రకాష్ ఆధ్వర్యంలో హీరో హరిహరన్ చేతుల మీదుగా అందజేశారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
28 నవంబర్ 2025

# ప్రజా సమస్యల పరిష్కారమే రచ్చబండ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం

## – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి స్పష్టం



**పెద్దతిప్పసముద్రం,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారమే రచ్చబండ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పీటీఎం మండలంలో జరిగిన గడప గడప కార్యక్రమంలో మమేకమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా అటుగా వెళ్తూ స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు బైపాస్ రోడ్ నందు బి.కొత్తకోట యువతతో ఎమ్మెల్యే మాట్లాడి ప్రజలకు న్యాయం చేసే విధంగా అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.యువతతో కలిసి కాఫీ తాగుతూ స్థానిక యువతతో ముచ్చటించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు.ప్రజల మధ్యకు వెళ్లివారి సమస్యలు,అభిప్రాయాలు,అవసరాలు ప్రత్యక్షంగాతెలుసుకొనివాటికి పరిష్కార మార్గాలను వేగంగా అందించడానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచింది.ప్రతి ఇంటి ముందుకు చేరుకుని ప్రజలతో మమేకమై మాట్లాడటం,వారి జీవన విధానాన్ని అర్థం చేసుకోవడం,వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పనులను వివరించడంవంటిఅంశాలలోఎమ్మెల్యే వినయాన్ని, ప్రజానీకంపై ఉన్న ప్రేమను చూపించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పాలన పట్ల విశ్వాసం మరింత బలపడటమే కాక, శాసనసభ్యులు ప్రజలతో ఎప్పటికప్పుడు అనుసంధానంలో ఉంటారనే భావన మరింత బలపడింది. గ్రామ అభివృద్ధి,సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై జరిగిన చర్చలు ఎంతో నిర్మాణాత్మకంగా సాగాయి.ప్రజల నుంచి వచ్చిన సూచనలను ఎమ్మెల్యే అత్యంత శ్రద్ధగా వినడం,వాటికి తక్షణమే స్పందించి పరిష్కారాలు సూచించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకువచ్చింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు



మంజునాథ్ రెడ్డి, సురేంద్ర ఇంతియాజ్,పేటీఎం మంజు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సిఆర్ చిన్నికృష్ణ, ఎంపీటీసీ నాగార్జున్ రెడ్డి,మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,మాజీ సచివాలయ కన్వీనర్ జి.చాంద్ బాషా,వైసిపి నాయకులు బాంబే మోదిన్,టీ.జనార్ధన్,ఎస్. మొహమ్మద్ సాదిక్,బీసీ కాలనీ బాబాజాన్,సబ్జీ, తరుణ్, రత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం

▪ టిడిపి యువనేత కొణిదెల లోకేష్ నాయుడు హర్షం ▪ ఎన్టీఆర్ కూడలిలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టమని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనేత కొణిదెల లోకేష్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.ఆయన ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో తెలుగు తమ్ముళ్లు బాణసంచా పేల్చి, థాంక్యూ సీఎం సార్ అంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుదీర్ఘమైన చరిత్ర,ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన మదనపల్లెని కూటమి ప్రభుత్వం జిల్లాగా ప్రకటించడంతో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు.భారతదేశంలోనే అతిపెద్ద రెవెన్యూ డివిజనుగా ప్రసిద్ధిగాంచిన మదనపల్లెని జిల్లా చేయకుండా అప్పటి వైసీపీ ప్రభుత్వం ఇక్కడి ప్రజలను మోసం చేసిందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మదనపల్లి పర్యటనలో జిల్లాపై స్పష్టమైన హామీఇచ్చారని,ఆ హామీని నెరవేర్చి ప్రజలకు బహుమతిగా ఇచ్చారన్నారు.అప్పట్లో యువనేత కొణిదల లోకేష్ నాయుడు అప్పట్లో యువగళం



పాదయాత్ర,సీఎం చంద్రబాబు పర్యటనలను విజయవంతం చేయడంతోపాటు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అంతేకాకుండా టిడిపి ఎన్నారై విభాగాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించారని కొనియాడారు. మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రినారాలోకేష్‌బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలోనిరంజన్‌నాని,రాజేష్ రాటకొండ ,వంశీశ్రీనరసింహా,రాటకొండగగన్, మహేష్ రాటకొండ,అయూబ్ బాషా,సుబ్ర హ్మణ్యం రెడ్డి,కాశీ శ్రీరామ్ వాల్మీకి,టేకులపాళ్యం ప్రకాష్ నాయుడు, నాయిబ్రాహ్మణ సమితి నాయకుడు ప్రభాకర్,పూసా మోహన్‌రెడ్డి,జస్వంత్‌చౌదరి,సిపిఎన్ రెడ్డి శేఖర్, మల్లెం ప్రకాష్ నాయుడు, హెూటల్ శంకర, సికిందర్,పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అటల్ శిక్షణను ఆకస్మికంగా సందర్శించిన యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్




**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న అటల్ టింకరింగ్ పాఠశాలల వర్క్ షాప్ ను యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. వర్క్ షాప్ లో ఆటల్ టింకరింగ్ పాఠశాలలఉపాధ్యాయులురూపొందిస్తున్న ప్రాజెక్టులను ఆయన పరిశీ లించారు. ఉపాధ్యా యులను ఉద్దేశించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ప్రయోగశాలలలో అటల్ క్యాలెండర్ ను అనుసరించి క్రమము తప్పకుండా విద్యార్థులతో ప్రాజెక్టులు చేయించా లని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు నిర్వహించిన ఈ కార్యక్రమాలను ప్రధానోపాధ్యా యులు ప్రతినెలా మానిటరింగ్ చేసి లీఫ్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఒక నెలలో జరిపిన కార్యక్రమాలన్నింటినీ అటల్ డాష్ బోర్డులో తప్పనిసరిగా పొందుపరచాల న్నారు. కేంద్ర ప్రభుత్వ ఆటల్ ఇన్నోవేషన్ మిషన్, రాష్ట్ర సమగ్ర శిక్ష, యూనిసెఫ్ ఈ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అటల్ ప్రయోగశాలలో కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే విద్యార్థులు శాస్త్రవేత్తలుగాను, వ్యవస్థాపకులు గాను రూపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏ ఎం ఓ అసదుల్లా, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ ఆంజనే యులు, వేణుగోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి



**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య నూతన అధ్యక్షులు గా ఎన్నికైన పెండ్యాల విజయకుమార్, పాలక వర్గ సభ్యులు కలువ సోమ శేఖర్, కుమార్ లకు గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మధ్యాహ్నం రైల్వే కోడూరు పట్టణం ఆర్య వైశ్య ఉత్సవ మండపం నందు జరిగిన ఆర్య వైశ్య సంఘ కొత్త కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలోపాల్గొని ,నూతన బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్, పాలకవర్గ సభ్యులు కలువ సోమ శేఖర్, కుమార్ లకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పటాలను అందించి,శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలోమాజీఆర్యవైశ్యసంఘంఅధ్యక్షులుగునిశెట్టి రమేష్, వైఎస్ఆర్సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ శనిశెట్టి నవీన్, మేడా వెంకట సుబ్బయ్య,వాకచర్ల సత్య నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి పదవికి మన్సూర్ అలీ ఖాన్ దరఖాస్తు



**రాయచోటి రూరల్ ,మేజర్‌న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో లి"సంఘటన్ సృజన్‌అభియాన్" (సంస్థాగతనిర్మాణ కార్యక్రమం) నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా, అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో, అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నా అభ్యర్థిత్వాన్ని కోరుతూ దరఖాస్తును సమర్పించడం జరిగిందన్నారు.ఈ అప్లికేషన్‌ను ముఖ్యఏఐసీసీ అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ కె.మహేంద్రన్‌కిఅందజేశాను.పార్టీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి, రాహుల్ గాంధీనాయకత్వంలో జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో పార్టీని ముందుకుతీసుకెళ్లేందుకు ప్రజాసమస్యలపై పోరాడేందుకునేనుఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నేను అన్ని విధాలుగా అర్హత కలిగి ఉన్నాయని తెలియజేశారు.

# గృహ నిర్మాణం కొరకు జియో టాకింగ్ చేసుకోండి

**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని కేసాపురం గ్రామంలో ఆవాస్ యోజన ఎన్టీఆర్ పథకం కింద అర్హులందరూ అర్హులందరూ జియో టాకింగ్ చేసుకోవాలని చిన్నమండెం మండల టిడిపి ఇన్చార్జి మూవీ రెడ్డప్ప తెలిపారు గురువారం కేసాపురం గ్రామంలో అన్ని పల్లెల్లో నిర్వహించిన ఆధార ద్వారా జియో టాకింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ నెల 30 వరకు రాష్ట్ర ప్రభుత్వం గడువు ఇచ్చినందువల్ల మండలంలోని 13 గ్రామ పంచాయతీల గల ఎవరైతే ఉన్నారో ప్రతి ఒక్కరు జియో టాకింగ్ చేసుకొని ఎన్టీఆర్ గృహ పథకంద్వారాలబ్ధిపొందాలనిఆయనఅన్నారుఈటాకింగ్ సర్వేలో గ్రామస్థులతో ఆయనమాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలు గురించి ప్రజలకువివరిస్తూ ప్రతిఒక్క పథకం ద్వారాలబ్ధిపొందుతూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల ఇంచార్జ్ మూవీ రెడ్డప్ప గ్రామస్తులతో తెలిపారు.



# ఆకాశాన్నంటిన టమోటా ధరలు



ఏమి కొనాలి ఏమి తినాలి అంటున్న ప్రజలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ఇటు మధ్యకాలంలో తుఫాను ప్రభావంతో కూరగాయల ధరలు కొండెక్కాయి. ప్రస్తుతం టమోటా ధర ఆకాశాన్నింటింది కేజీ టమోటా 80 రూపాయలు పలుకుతుంది. ప్రతి ఒక్క రకం కూరగాయల కొనాలన్న కొనలేని స్థితిలోకి పేద మధ్య తరగతి ప్రజలు ఏమి కొనాలి ఏమి తినాలి అన్న విధంగా అయిందని కూరగాయల ధరల రోజురోజుకు పెరుగుతున్నాయి తప్ప తగ్గినప్పుడు నామ మాత్రంగా చూపుతారే తప్ప ప్రజలకు అందు బాటులో ఉండే ధరలను ఎప్పుడే కానీ అందు బాటులో ఉండవని విమర్శలు గుప్పుమంటు న్నాయి. దుకాణాల వద్దకు వెళ్లి ఎందుకు ఇంత ధర పలుకుతుందని అడిగితే ఎగుమతి దిగుమతి చేసేవారు మాకు ఈ ధరలకు ఇస్తున్నారు. మేము ఎలా అమ్మాలి ధర పెంచకపోతే మాకు నష్టం జరుగుతుందని సగటు వ్యాపారి తెలియ జేస్తున్నారు. కానీ ధరల విషయంలో ఎక్కే కానీ కనీసం తూకాల విషయంలో కూడా చొరవ చూపిన దాఖలాలు లేవనే మాటలు ప్రజల నోట వినపడుతున్నాయి. ఆకాశాన్ని అంటిన ధరలను ఎట్టకేలకు కొని తినాలి కాబట్టి ఏమి చేయాలి అనే ఆలోచనలో పడతారే తప్ప విదిలేని పరిస్థితిలో కొనాల్సిందే కానీ సరిపెట్టుకుంటున్నారు ప్రజలు. వీటిపై ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులోకి తీసుకువస్తే బాగుంటుందని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

# రబీలో రైతులు వాణిజ్య పంటలు వేసుకోవచ్చు...

చైర్మన్ కొటాల శివకుమార్



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని పెద్దేరు ప్రాజెక్ట్ ఆయకట్టులోని ప్రతి ఎకరం సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని ఆయకట్టుచైర్మన్‌కొటాలశివకుమార్ కోరారు. గురువారం ప్రాజెక్టు ఆవరణంలో జరిగిన ఆయకట్టు రైతుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు కుడి కాలువ కింద 8.6 కిలోమీటర్లు ఎడమ కాలువ కింద 8.2 కిలోమీటర్లు సుమారు 4000 ఎకరాలు సాగుకు తీర్మాణించినట్లు తెలిపారు. రైతులు రబీ సీజన్‌కువేరుశనగ,మొక్కజొన్న,వరి, టమోటా, వాణిజ్య పంటలు వేసుకోవాలని సూచించారు.ఆయకట్టు రైతులు నీటి వృధా కాకుండా పంటలు సాగు చేసు కొనిఅధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయకట్టుమెంబర్లుగంగిరెడ్డి,శివనాగిరెడ్డి,తేజమూర్తినాయుడు, మాజీ సర్పంచ్ లు కృష్ణమూర్తినాయుడు,రాము,మాజీఎంపిటిసి ఓబులేసు, జనసేన నరసింహులు, డీలర్ నారాయణస్వామి,ఉపసర్పంచ్‌రాజన్న,వెంకటస్వామి, కాయలపల్లి మల్లికార్జున,శ్రీనివాసులు,కిట్ట, మల్లయ్య, లస్కర్ శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన

- ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధనతో ప్రాథమిక విద్య బలోపేతం
- డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అవసరమని డైట్ ఇన్‌చార్జ్‌ప్రిన్సిపాల్‌మడితాటినరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మోటకట్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి బేస్‌లైన్ టెస్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బేస్‌లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో పిక్చర్ రీడింగ్, అక్షరాల గుర్తింపు, పదాల పఠనం, పేరాగ్రాఫ్ చదవడం, కథ అవగాహన వంటి అంశాలను పరీక్షిస్తున్నామన్నారు. గణితంలో సంఖ్యల గుర్తింపు, తీసివేత, గుణకం, బాగహారం వంటి ప్రాథమిక నైపుణ్యాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాల ద్వారా ప్రతి విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నాడో శక్తి సామర్థ్యాలను తెలుసుకోవచ్చన్నారు. ఏ పాఠశాలలు/క్లస్టర్లు/జిల్లాలు వెనుకబడి ఉన్నాయో స్పష్టత లభిస్తుందనితెలిపారు. ఈ సమాచారం ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2026 నాటికి ప్రతి విద్యార్థి ఎఫ్ఎల్ఎన్‌లక్ష్యాలను సాధించేందుకు రీమిడియల్ బోధన, ప్రత్యేక శిక్షణలు అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుచప్పిడి పద్మజ, చాత్రోపాధ్యాయినులు షేక్ అతియా, రజియా, సీఆర్‌పీ వసుంధర, ఉపాధ్యాయులు నాగేశ్వర నాయక్, నరసింహులు, నాగశేషారెడ్డి,గౌర్రేనాయక్‌తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శ్రేయస్సుకు పీజీ,హాస్టల్ యజమానులు శ్రద్ధ తీసుకోవాలి

- మదనపల్లె రూరల్ సీఐ రవి నాయక్ సూచనలు
- మిట్స్ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ యూనివర్సిటీ) నందు గురువారం స్థానిక అంగళ్లలో నిర్వహిస్తున్న హాస్టల్ యాజమాన్యాన్ని మరియు వార్డన్లతో మిట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె రురల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ మరియు ముదివేడు సబ్ ఇన్స్పెక్టర్ మధు రామచంద్రుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ హాస్టళ్లలో సురక్షితమైన మరియు క్రమశిక్షణా వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని మరియు విద్యార్థుల కోసం క్రమం తప్పకుండా భద్రతా ఆడిట్‌లు మరియు ఫిర్యాదుల పరిష్కార విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. హాస్టళ్లు విద్యార్థులకు ముఖ్యంగా కుటుంబాలకు దూరంగా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు రెండవ ఇళ్లుగా ఉండాలని, హాస్టల్‌వాతావరణాలభద్రత మరియు క్రమశిక్షణను నిర్ధారించడం కేవలం దినచర్యకు సంబంధించిన విషయం మాత్రమే కాదని,ఇది విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యా విజయాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే బాధ్యతఅని,ఇది మరవకూడదని ఆయన అన్నారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ మధు రామచంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైనజీవన వాతావరణాలను నిర్మించడంలో విద్యాసంస్థలకు మద్దతు ఇవ్వడంలో స్థానిక పోలీసు శాఖ యొక్క నిబద్ధతను ఆయన చెప్పారు. హాస్టల్ నిర్వాహకులు ప్రతి విద్యార్థి యొక్క వివరాలనుమరియువారి కుటుంబ వివరాలను హాస్టల్‌లో పొందుపరుచుకోవాలని అన్నారు. హాస్టళ్లలో క్రమాన్ని నిర్వహించడానికి క్రమం తప్పకుండా హాజరు పర్యవేక్షణ,అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక,సరైన లైటింగ్ మరియు నిఘా వ్యవస్థలు మరియు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక చర్యలు చాలా అవసరమన్నారు. తక్షణమే వార్డెన్లు మరియు సహాయక సిబ్బంది ఉండటం హాస్టల్ నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులు, వార్డెన్లు మరియు చట్ట అమలు అధికారుల మధ్య ఇంటరాక్టివ్ సెషన్‌లు నమ్మకం మరియు అవగాహనను పెంపొందిస్తాయి. భద్రతా ప్రోటోకాల్‌లు, ర్యాగింగ్ నిరోధక విధానాలు మరియు సైబర్‌అవగాహనగురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం నేటి సందర్భంలో కూడా అంతే ముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది మారుతీ ప్రసాద్,రియాజ్ అలీ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాకిబండ జడ్పీహెచ్ ఎస్ హై స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని చాకిబండ గ్రామపంచాయతీలో గురువారంమండల అభివృద్ధి అధికారి ఏ ఆదినారాయణ హై స్కూల్ నుతనిఖీచేసివిద్యార్థి విద్యార్థులతో సమస్యల గురించి అక్కడ ఉండటటు వంటి సదుపాయాలగురించిఅడిగితెలుసుకున్నారుమధ్యాహ్నంపిల్లలతోపాటు ఆయన భోజనాలు చేయడం జరిగినట్లు హైస్కూల్ హెడ్మాస్టర్ రామరాజు తెలిపారు.



# సబ్సిడీతో పాడి రైతులకు దానా పంపిణీ



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** మండలంలో ఎక్కువమంది పాడి పశువుల ద్వారా అన్ని విధాల లబ్ధి పొందుతున్న వల్ల పాడి రైతులకు మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు గాను 42.5 టన్నుల దాన సరఫరా కావడంతో గురువారం అన్ని మండలాల్లో ముందుగా ఆన్లైన్ చేసుకున్న రైతులకు పశు పోషణకొరకుదాన పంపిణీచేయడం జరిగినట్లు అధికారులు తెలిపారు అలాగే కొత్తపల్లి పంచాయతీలు 80 ప్యాకెట్లకు గాను అనగా 4 టన్నులు దానాలు గురువారంవెటర్నరీ అధికారి వేమకుమారి పంపిణీ చేయడం జరిగి నట్లుఆమె తెలిపారుఈకార్యక్రమంలోమండలములోనిశ్రీరామ్‌నగర్ శ్రీనివాసపురం నేరెళ్ల వంక కొత్తపల్లి కురవపల్లి చెరువు ముందల కురవపల్లి గ్రామాల పాడి రైతులు పాడిపశువులకు పోషణ దాన తీసుకోవడం జరిగినట్లు ఆమె తెలిపారు.

# 13న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

ఏ మహేష్, చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి

**పీలేరు మేజర్‌న్యూస్ :** గురువారం సాయంత్రం ఇన్సూరెన్స్ అధికారులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, ఇతర న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. మోటార్ వాహన కేసులు ఎక్కువ మోతాదులో పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలియజేశారు. ఎక్కువ సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ చేసుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు.



# నీరుగట్టు యానాదయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన కస్తూరి



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నీరుగట్టు యానాదయ్య మరణించడం పెనగలూరు మండల టిడిపి పార్టీకి తీరని లోటని ఆయన తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పని చేస్తూ పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు నిభద్రతతో చురుకుగా పాల్గొనే వాడని ఆయన సేవలు మరవలేని అని తెలుగుదేశం పార్టీ ఒక మంచి సీనియర్ నాయకున్ని కోల్పోవడం బాధాకరమని ఆయనకు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత మాచనేని విశ్వేశ్వరనాయుడు, పెనగలూరు మండల టిడిపి అధ్యక్షుడు ఏంజెర్ల నారాయణరెడ్డి, వారి సుబ్బరాయుడు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుండుపల్లి టిడిపి మండల అధ్యక్షుడు శుభాకాంక్షల వెల్లువ



**రాజంపేట, మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడుని, సుండుపల్లి మండల టిడిపి సీనియర్ నాయకులు కాంచనరెడ్డయ్య మర్యాదపూర్వక కలిసి శాలువాను కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని సుండుపల్లి మండలంలో బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జెండాలు ఎగురువేసేలా చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు పనిచేసి, స్థానిక ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో తెలుగుదేశంప్రభంజనాన్నిసుండుపల్లి మండలంలో చూపించాలని, రమేష్ నాయుడుకు అవకాశం ఇచ్చిన టిడిపి అధిష్టానానికి, నియోజకవర్గ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ నాయుడు, చలపతి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించ వచ్చని ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది తెలిపారు . బుధవారం మండలంలోని నారాయణరెడ్డిపల్లి గ్రామం , మోటకట్ల గ్రామంలో మండల టిడిపి ఇన్చార్జ్ రైతు వంగిమళ్ల శివప్రసాద్ రెడ్డి మామిడి తోటలో తొమ్మిది ఎకరాలలో 22 రకాల విత్తనాలను బీజమృతంతో విత్తన శుద్ధి చేసి దుక్కిలో వేసినట్లు తెలిపారు. మామిడి తోటలో ఆర్డీఎస్ వేయడం వలన నేల బీడు భూమిగా లేకుండా 365 రోజులు పచ్చదనంతో భూమిని కప్పి ఉంచుతుందన్నారు. నేలలో పోషకాలు కోల్పోకుండా సూర్యరశ్మి నేరుగా భూమి మీద పడకుండా పంటకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు . మామిడి తోటల్లో ఈ పద్ధతి అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలం ఇన్చార్జి వంగిమళ్ల శివప్రసాద్ రెడ్డి, ఏపీసి ఏం ఎఫ్ సిబ్బంది . ఆదిత్య రామ్ పవన్ రెడ్డి, ఎంప్టీ మానస, ఎఫ్ఎమ్టి లు సుబ్రమణ్య ఆచారి, లక్ష్మి, ఐ సి ఆర్ ఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.



# భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు దోపిడి
- ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి
- సిపిఐ జిల్లా సమితి డిమాండ్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూ బకాసురులు రెవిన్యూ యంత్రాంగం సహాయంతో ఏదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న వ్యక్తులు, వాటిని జిల్లాలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో దొంగ రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్టర్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు గురువారం స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులను కొంతమంది ప్రభావశీలులు, రియల్ ఎస్టేట్ లాబీలు అధికార పార్టీ నాయకులు అక్రమంగా స్వాధీనంచేసుకుని ప్రజా ప్రయోజనాలను నాశనం చేస్తున్నారనిప్రభుత్వ భూములు పాఠశాలలు, ఆసుపత్రులు,రహదారులు,ప్రజాసౌకర్యాల నిర్మాణానికి కేటాయించబడాల్సి ఉండగా, అవి వ్యక్తిగత లాభాల కోసం అన్యాయంగా వినియోగించబడుతున్నాయి. ఈ అక్రమ కబ్జాలు జిల్లా అభివృద్ధికి




ప్రధాన అడ్డంకిగా మారాయి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ భూములపై తక్షణ సర్వే నిర్వహించాలి, అక్రమ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా ప్రజానీకానికి పారదర్శకంగా భూసమాచారం అందుబాటులో ఉంచాలని అక్రమ ఆక్రమణలను తొలగించి ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం, భూమి లేని నిరుపేదలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములను జిల్లాలో ఉన్నటువంటి కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో పత్రికల్లో కూడా వరుస కథనాలు వస్తున్నాయని వారన్నారు అలాగే కొన్ని తాసిల్దార్ కార్యాలయలల్లో భూ కబ్జాదారులు ఇచ్చే ధనానికి సర్వేర్లు, వీఆర్వోలు చివరికి తాసిల్దార్ సైతం ప్రభుత్వ భూములను కొందరికి దోచిపెడుతున్నారని అలాంటి అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై కూడా విచారణ జరిపి చర్యలు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూములు ప్రజల సంపద.వాటినికాపాడటం ప్రభుత్వ బాధ్యత,దోచుకున్న వాడికి దోచుకున్నంత కాకుండా జిల్లాలో దళితులు గిరిజనులు బహుజనులు అట్టడుగు వర్గాల వారు చాలా సంవత్సరాల నుండి తన సొంత కాళ్లపై నిలబడడానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని అనేకమార్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయాల్లోదరఖాస్తుచేసుకున్నప్పటికీ అర్హులైనటువంటి వారికి భూమి దక్కడం లేదని వారి దరఖాస్తులు ఆయా కార్యాలయాల్లో చెత్త బుట్టలో పడిపోతున్నాయని రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ నివాసాలు నివాస స్థలాలు తన సొంత కాళ్ళ మీద వారు నిలబడ్డానికి వ్యవసాయ భూమి వారికి వచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కొన సాగిస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు జగన్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సుడిగాలి పర్యటన

- నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం
- ఎంపీకి పెద్దఎత్తున అర్జీలు అందజేసిన ప్రజలు
- ఎంపీ రాకతో వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో నూతనోత్సాహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పర్యటించారు.గురువారం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఎంపీకి ఘనంగా స్వాగతం పలికారు.మదనపల్లి గ్రామీణ మండలం సిటియం రోడ్డు ఓవర్ బ్రిడ్జి నుండి పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి ఎంపీ చేరుకున్నారు.ఇందులో భాగంగా నియోజకవర్గం యువజన విభాగమ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి హర్షధ్వానాల నడుమ ఎంపీకి స్వాగతం పలకడం జరిగింది.కాగా మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించిన నేపథ్యంలో అధికార పార్టీ విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఏలాంటి ఘర్షణలు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.అయితే ఎంపీ మిథున్ రెడ్డి రాకను దృష్టిలో పెట్టుకొని పెద్దఎత్తున ప్రజలు ఎంపిడిఓ కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరిం చాలని ఎంపీకివినతిపత్రాలు అందజేశారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఎంపీపీ రెడ్డమ్మ,ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రజలు,పార్టీ శ్రేణులతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసింది.సుమారు మూడు గంటల సమయం ప్రజలనుంచిఎంపీఅర్జీలుస్వీకరించి,వారి సమస్యలను ఆలకించి,వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.అయితే ఎంపీని కలవడానికి వైయస్సార్సీపిపార్టీనాయకులు,కార్యకర్తలు నియోజకవర్గంనుంచి పెద్దఎత్తున తరలిరావడం జరిగింది. ఎంపీ రాకతో వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.అలాగే వైయస్సార్సీపి సెంట్రల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్‌బాడీమెంబర్ షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,వైస్ చైర్మన్లు నూర్ అజాం,జింక చలపతి,ఎంపీపీ రెడ్డమ్మ,మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర, వైయస్సార్సీపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏకరీముల్లా, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఇర్ఫాన్ షేక్,మేధావులఫోరంరాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,బీరంగి రేవతి మండల అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి, ఆనంద పార్థసారథి,మాజీ



మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,సిద్ధల దీపా,వైస్ ఎంపిపి డిష్ రమణ,వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు సిద్ధల వేమారెడ్డి,శారదా రెడ్డి,నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,కొత్తపల్లి మహేష్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు, బీఏ ఖాజా,ఈశ్వర నాయక్,పాల్ చంద్రశేఖర్, రాజేష్,రజనీ నరేంద్ర,మాధవ రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,నరసింహులు నాయుడు,చరణ్ ,పవన్ తేజ, అశోక్ రాయల్,చిన్నికృష్ణ,ఆర్టీఓ నూర్,డవ్ నాగరాజ,లలితారెడ్డి,మేరీ,వినుతా భాయ్, నాగమణి,మంజుల, అమ్మాజాన్,షమా,పద్మప్రియా రెడ్డి సుగుణా రెడ్డి,కౌన్సిలర్లు సర్పంచులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లా సాధకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– టిడిపి సీనియర్ నాయకులు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) ప్రశంసలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా మదన పల్లె ప్రజల మనసులో నిండిన జిల్లా హెూదా కోరికను,ప్రతి అసెంబ్లీ సమావేశంలో గళం వినిపించి,పట్టుదలతో పోరాడి,నిజం చేసి చూపిన మదనపల్లి జిల్లా సాధకుడు ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అని టిడిపి సీనియర్ నాయకులు,33వ వార్డు ఇంచార్జి రామిశెట్టికృష్ణ (కమలామర్రి) ప్రశంసించారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మదనపల్లెకు జిల్లా హెూదా ఇక్కడప్రజలచిరకాల ఆకాంక్ష అన్నారు.ఆ కోరికను నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మదన పల్లి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలుతెలియజేస్తున్నామన్నారు. ఈనిర్ణ యం ఒక పరిపాలనా మార్పుమాత్రమే కాదు, మదనపల్లె ప్రజల సంవ త్సరాల ఆతృతకులభించినచారిత్రాత్మకసమాధానమన్నారు. ప్రజా నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సారథ్యంలో మదన పల్లె జిల్లామరింత అభివృద్ధిపథంలో నడవాలని ఆకాంక్షించారు.



# రైతులకు పంచ సూత్రాల అమలుతో రైతులకు ఆర్థిక అభివృద్ధి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం పీవీ జి పల్లి గ్రామమంనందు వ్యవసాయ రైతులకు పంచ సూత్రాలు అమలుపై అవగాహన కల్పించారు వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం తెలియజేస్తూ అధికారులు వ్యవసాయదారి రైతులతో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలోని పంచ సూత్రాల అమలతో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమనిఅన్నదాతసుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి 20వేల ఆర్థిక సాయం చేసి రైతు అభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు కాబట్టి ఈ పథకాల కింద ఇంకా డబ్బులు జామకాని రైతులు మీ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. పట్టు పరిశ్రమ అధికారులు మాట్లాడుతూ పట్టు పరిశ్రమ రైతులకుఎంతగానో లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన సాంకేతిక పద్ధతులు మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు తక్కువ నీటితో ఎక్కువ విస్తరణంలో పంటలు పండించుకోవడం పాటు అందులో డిమాండ్ ఉన్న పంటలు పండించుకోవాలి, పంట మార్పిడి పాటించాలి, రాగులు జొన్నలు సజ్జలు లాంటి పంటలు పండించాలి అని రైతులకు తెలియజేశారు. ప్రతి రైతు సాగులో సాంకేతికతను అందిపిచ్చుకోవాలని తెలిపారు అందుకే రైతుకు 90 నుండి 100% రాయితీ తో డ్రిప్పు పథకాన్ని అందిస్తున్నాము, అదేవిధంగా రైతులు పంటలు పిచికారి డ్రోన్లను ఉపయోగించి చేయాలి అలాగే మామిడి బొప్పాయి పంటల స్థానంలో డ్రాగన్, కోకో,కొబ్బరిపంటలువేసుకోవాలని రైతులకు తెలియజేశారు.పండించిన పంటకు విలువ పెంచడానికిప్రభుత్వప్రవేట్భాగస్వామ్యంతో ఫుడ్ ప్రాసెసింగ్‌యూనిట్లుఏర్పాటుచేయడానికిప్రయత్నాలు జరుగుతున్నాయనితెలిపారు.ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది మస్తాన్, మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఉపయో గపరం అనిరసాయనఎరువులనుతగ్గించిప్రకృతి వ్యవసా యం వైపు మొగ్గుచూపాలనిరైతులనికోరారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు పోలూరు కృష్ణమ నాయుడు ప్రకృతివ్యవసాయసిబ్బంది లోకేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, సునీత గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# మైనారిటీల సామాజికాభివృద్దే వైసీపీ లక్ష్యం

– మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనారిటీల సామాజికాభివృద్దే వైసీపీ లక్ష్యమని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురం మైనారిటీ నాయకులు బుధవారం రాత్రి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో మైనారిటీలకు పెద్దపీట వేసి సముచిత గౌరవాన్ని కల్పించడం జరిగిందన్నారు.ఉన్నతమైన ఉపముఖ్యమంత్రి, శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ పదవులతో పాటు నలుగురికి ఎమ్మెల్సీ పదవులు,13కార్పొరేషన్ల చైర్మన్ పదవులను అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు ఇచ్చారని, అంతేకాకుండా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మసీదులు దర్గాలు, ఈద్గాలు తదితర మైనారిటీల ధార్మిక సంస్థల అభివృద్ధికి విశేష కృషి జరిగిందన్నారు. గత వైసీపీ పాలనలోనే ఉర్దూను ద్వితీయ అధికార భాషగా పరిగణిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.మైనారిటీల శ్రేయస్సు వైసీపీతోనే సాధ్యమని,మైనారిటీల అభ్యున్నతి తమ పార్టీ అధినేత జగన్ ధ్యేయమన్నారు.ప్రస్తుతం సంస్థాగతంగా పార్టీ పదవుల్లోనూ మైనారిటీలకు ప్రాధాన్యత కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, నాయకులు ఖాదర్ బాషా,సమీ,అమీన్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

– హాజరుకానున్న ఏఐసీసీ,జిల్లా పార్టీ నాయకులు – జయప్రదం చేయాలని డిసిసి మహిళా అధ్యక్షురాలు నిగార్ సుల్తానా పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని జెసిఎం కమ్యూనిటీ హాల్ నందు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు అనగా (శనివారం) ఉదయం 11 గంటలకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి నిగార్ సుల్తానా పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ కె.మహేంద్రన్,



ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి,ఏఐసిసి సెక్రటరీ గణేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని,అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యంగా సంస్థాగతంగా పార్టీని నిర్మాణం చేయుట మరియు భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన ప్రణాళికలపై చర్చించడం జరుగుతుందన్నారు.కావున ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# కళ్యాణ్ శివ శ్రీనివాస రావుని కలిసి అతికారి కృష్ణ



**రాజంపేట, మేజర్‌న్యూస్:** మంగళగిరి జనసేనపార్టీ కార్యాలయంలో గురువారం జనసేన పార్టీ అధినాయకులు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , జనసేన పార్టీ తరఫున పోలీస్ హౌసయింగ్ కార్పొరే షన్ చైర్మన్ గా కళ్యాణ్ శివ శ్రీనివాస రావుని నియ మించడంజరిగినది.ఈ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అధికారి కృష్ణ కేకే ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు వారితోపాటు జనసేన నాయకులు పసుపులేటి గంగయ్య చిన్న కొండ విజయ్ అధికారి బాలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి

ఎమ్మెల్యే అరవ శ్రీధర్,



**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండలంలో తొలిసారిగా 'జనవాణి' కార్యక్రమాన్ని జనసేన పార్టీ ప్రారంభించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. శుక్రవారం, ఉదయం చిట్వేలి ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమం జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,అధ్యక్షతన జరుగనున్నట్లు పార్టీ నేతలు తెలిపారు.ప్రజలకు ఎదురవుతున్న చిన్నా పెద్దా సమస్యలకు ప్రభుత్వం వద్ద జాప్యం లేకుండా, నేరుగా ప్రజా ప్రతినిధి వద్దే వినతి పత్రాలు అందజేసి పరిష్కారం పొందే వ్యవస్థను బలోపేతం చేసేందుకే ఈ 'జనవాణి' కార్యక్రమాన్నిప్రారంభిస్తున్నట్లు జనసేన నాయ కులు చెప్పారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, వెలుతురు సమస్యలు, పింఛన్లు, రేషన్, హౌసింగ్, రైతు సంబంధిత ఇబ్బందులు వంటి ప్రజా సమస్యలను వెంటనే నమోదు చేసి సంబంధిత శాఖలకుపంపించిత్వరితగతినపరిష్కరించేందుకుప్రత్యేక బృందాలు పనిచేస్తాయని ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది.ఇకముందు ప్రతి నెలా నియమితంగా 'జనవాణి' కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామనే భరోసా ఎమ్మెల్యే ఆరవశ్రీధర్, ఇచ్చారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో విశేష పూజలు

– స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**పట్టణంలోని స్థానిక అయ్యప్ప దేవస్థానంలో నేడుఅనగాశుక్రవారంభగవతిసేవ,29పడిపూజఉదయం గణపతి హెూమం, కలశాభిషేకం,పడిపూజ,పుష్ప అభిషేకం,కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరిగినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద దేవాలయంగా రెండవ శబరిమలగాప్రసిద్ధి గాంచిన దేవాలయంలో ప్రతి సంవత్సరం లాగే పడిపూజ మహెూత్సవంఘనంగానిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి పట్టణంలోని అయ్యప్పభక్తులు,ప్రజలుపాల్గొనిఅన్నప్రసాదంస్వీకరించాలనికోరారు.కార్యక్ర మంలో సుధాకర్‌నాయుడు,జర్మన్‌రాజు, శివమూర్తి,ఆనందనాయుడు, భగవాన్, బి. వేణుగోపాల్, ఆనందనాయుడు,ముద్దుకృష్ణ,రవి,యోగి,నాగరాజు పాల్గొన్నారు



# విద్యార్థిని అభినందించిన టిడిపి నాయకులు

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలానికి చెందిన షేక్ నూర్ ఆయేషా అనే విద్యార్థిని నిన్న జరిగినటువంటి మాక్ అసెంబ్లీ సమావేశానికి వెళ్లడం అభినందనీయమని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు సంతోషాన్ని వ్యక్తపరిచారు మరియు పెనగలూరు మండల అధ్యక్షుడు ఏంజెర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ షేక్ నూర్ ఆయిషా మరెన్నో విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానానికి వెళ్లాలనిఆకాంక్షించారుఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, జిలకర సుబ్బయ్య, పెరుగుకిష్టయ్య నాయుడు, జిలకర సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించండి

– టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి మనోహనాయక్ వినతి



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మనోహర్ నాయక్ గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తనకు అవకాశం కల్పించాలని తన బయోడేటాను అందజేశారు.తాను 2014 నుండి 2016 వరకు ముసలికుంట గ్రామ కమిటీ అధ్యక్షునిగా పని చేశాను. 2016 నుండి 2018 వరకు పెద్ద మండ్యం మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంటుగాను 2018 నుండి 2021 వరకు చిత్తూరు జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శిగా పని చేశాను.2021 నుండి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శిగా కొనసాగుతున్నాను.గత ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో రాష్ట్ర ఎస్టీ సెల్ దొన్ను దొర,ధారు నాయక్ రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ సారథ్యంలో గత వైసిపి ప్రభుత్వం 16 సంక్షేమ పథకాలను రద్దు చేసినందుకు మరల తెలుగు దేశం పార్టీ కూటమి ప్రభుత్వం రావాలని రాష్ట్ర వ్యాప్తంగాధర్నాలుఉద్యమాలు చేపట్టడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన తండా,గిరిజన గూడెంలు కాలనీలుకూటమిప్రభుత్వం రావాలని రాష్ట్ర వ్యాప్తంగా తిరిగామని చెప్పడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కష్టపడ్డ కార్యకర్తలు అధైర్య పడొద్దు అండగా ఉంటాం



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం టిడిపి కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి విశ్వనాథ నాయుడు కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు పార్టీ కష్ట కాలంలో పార్టీ వెన్ను వెంటనే ఉంటూ పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమం చేసిన కార్యకర్తలు ఎవరు అధైర్యంపడొద్దు అందరికీ న్యాయం జరిగే విధంగా తను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ప్రస్తుత ఇంచార్జ్ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఎవరు ఏ సమస్య మీద ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన అమ్మ చెప్పాలని ప్రభుత్వ అధికారులు అంటున్నారని ఇది ఎంతవరకు సబబు అని కార్య నిర్వహణ కార్యదర్శిని కార్యకర్తలు అడిగారు అంతే కాక అమ్మ దగ్గరికి వెళితే మీరు వారి మనుషులు వీళ్ళ మనుషులు అంటున్నారని మేము ఎలక్షన్ సమయంలో కష్టపడి పనిచేసినప్పుడు మేము ఎవరు మనుషులమో తెలియదా ఎన్నికల్లో గెలిచిన తర్వాత కార్యకర్తలను గాలికి వదిలేసి గెలిచిన తర్వాత తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలోకి వచ్చిన వారికి పెద్ద పీట వేస్తున్నారని వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని వారికే పనులు జరుగుతున్నాయని కష్టపడ్డ కార్యకర్తలుతమఆవేశాన్ని కార్యనిర్వహణ కార్యదర్శి ముందర వెల్లబుచ్చారు అనంతరం కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ్ నాయుడు మాట్లాడుతూ ఎవరు ఎవరి మనుషులు కాదని అందరము తెలుగుదేశంపార్టీ మనుషులమేనని అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే ఎమ్మెల్యే గెలిచారని అది ఎమ్మెల్యే మర్చిపోవద్దని అన్నారు పెనగలూరు మండలంలో తెలుగుదేశం పార్టీని నమ్ముకుని అనాదిగా కొన్ని వందల కుటుంబాలు ఉన్నాయని వారిని కూడా పార్టీ నుండి దూరం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితబు పలికారు అనంతరం కార్యకర్తలకు ఎవరూ ఆధైర్య పడవద్దని కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అధిష్టాన దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్‌నాయుడు,మండల టిడిపి అధ్యక్షుడు ఏంజెర్ల నారాయణరెడ్డి,షేక్ షామీర్ భాష, పెరుగు కృష్ణయ్య నాయుడు, నాగేశ్వర్ నాయుడు, జిలకర సుబ్బయ్య,కోలా మురళి,తాటిపోయిన ధన నారాయణ నెల్లూరు పిచ్చయ్య, మల్లయ్య మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలువుతీరిన పదవులు : అట్టహాసంగా ప్రమాణ స్వీకారం



**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన టిడిపి నేతలు ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ గారు తెలిపారు సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు, రాజశేఖర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జిగా దారపునేని రాజా నాయుడు క్లస్టర్ కో కన్వీనర్‌గా శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారుసిద్ధవటం మండలం టిడిపి నూతన కార్యవర్గాన్ని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు రాజంపేటలోని ఏపీ చంద్రారెడ్డి గార్డెన్స్‌లో గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు టిడిపి అధ్యక్షులుగా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి, వీరనాల రామచంద్రయ్య మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని రాజా నాయుడు, కో కన్వీనర్ గా శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాలతో నూతనంగా సిద్ధవటం మండలం టిడిపి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేవిధంగా కార్యవర్గ సభ్యులు పనిచేసే ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని టిడిపిలో వర్గాలకు చోటు లేదని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించాలని తెలిపారు నియోజకవర్గ స్థాయిలో ప్రతి మండలంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారంఅయ్యేవిధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్,మండలప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య,మండలక్లస్టర్ఇంచార్జ్ రాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు, చలమయ్య,అసెంబ్లీ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, కో కన్వీనర్ శంకర్ రెడ్డి,, కడప జిల్లా యాదవ్ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ తెలుగు రైతు జనరల్ సెక్రెటరీమల్లువెంకటసుబ్బారెడ్డిపార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు అక్కిశెట్టిమణి, అసెంబ్లీ మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగభూషణం, గాలి సుబ్రహ్మణ్యం,, జింక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

## లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమ ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుముల మదన్ మోహన్ తెలిపారు. గురువారం నాడు మద్దిరేవుల గ్రామం బూడిదగుంటపల్లెలో రైతన్న-మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి రైతును వ్యక్తిగతంగా కలుసుకొని వారిసమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులుకు అందిస్తున్న సబ్సిడీ మరియు వ్యవసాయ పథకాలను రైతులకు వివరించి సూపర్ సిక్స్ హామీల్లో ఇచ్చిన ప్రతి పథకం రైతులకు అందజేస్తున్నామని అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ప్రతి ఒక్క రైతుకి 14,000 ఇచ్చామని ప్రతి హామీని నెరవేర్చారని ఆ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దక్కుతుందని తెలిపారు. మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా వెలుఘల్లు ప్రాజెక్టు నుండి ప్రతి ఒక్క చెరువు నీటితో పుష్కలంగా నింపుతామని తెలిపారని ఇప్పుడు మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి నీటిని సరఫరా చేసి రైతులు మొహాలలో ఆనందం చూశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.వో రాజకుమారి, హెచ్. ఓ సింధూరి, వ్యవసాయ అధికారులు,సచివాలయ సిబ్బంది రైతులు మరియు మద్దిరేవుల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆవుల మారెమ్మ గోవర్ధనగిరి గుడికి భూమి పూజ



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట కోదండ రామాలయం దీటుగా ఆవుల మారెమ్మ గుడి అభివృద్ధి శ్రీశ్రీ గోవింద రామాచార్యులుఒంటిమిట్ట మండలం కొండమాచ పల్లె గ్రామ సమీపంలో ఆవుల మారమ్మ గోవర్ధనగిరి గుడికి గురువారం శాస్త్రోత్తంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి గుడి పీఠాధిపతి శ్రీశ్రీ గోవింద రామాచార్యులు ఒంటిమిట్ట కోదండ రామాలయం అర్చకులు వీణ రాఘవాచారి మనోజ్ కుమార్ వేదమంత్రాలు మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగాశ్రీశ్రీ గోవింద రామాచార్యులు మాట్లాడుతూ ఒంటిమిట్టరామాలయానికిదీటుగాఆవుల మారెమ్మ గోవర్ధనగిరి అభివృద్ధి చెందుతుం దన్నారు హిందువులంతా ఆవులు మారెమ్మ గుడిని సందర్శించడం ద్వారాఆవులుమారెమ్మగుట్టగుడి మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుం దన్నారు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆవులు మారెమ్మ గుడి పెన్సిల లక్ష్మీనరసింహ గోశాల ట్రస్ట్ చైర్మన్ రేవూరి వెంకట నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దుంపల రమణారెడ్డి, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, సింగర్ భగీరథ ఆలూరికిషోర్‌మాజీసర్పంచ్‌శ్రీహరితెలుగు యువత అధ్యక్షులు వెంకటరమణ వేణు ఒంటిమిట్ట చైర్మన్ పాటూరు గంగిరెడ్డి వేణు డాక్టర్ శివకుమార్ టిడిపి నాయకులు రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారామ లక్ష్మణ హనుమత్ నూతన స్థిర విగ్రహ ప్రతిష్ఠ

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం దండ్లోపల్లి అరుంధతి వాడలో నందు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ నూతన స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ మరియు కు.డా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు ఆలయ కమిటీ వారు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,ఏ.ఎం.సి డైరెక్టర్ తులసి నాగేంద్ర,సీనియర్ నాయకులు గురుమూర్తి, మధుసూదన్ రెడ్డి,నరసింహ,కూటమి నాయుకులు కార్యకర్తలుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడిని సత్కరించిన టిడిపి శ్రేణులు

**సుండుపల్లె మేజర్‌న్యూస్:** సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం అనంతరం చప్పిడి రమేష్ నాయుడుని సుండుపల్లి మండల టిడిపి నాయకులు కాంచన రెడ్డయ్య, దామోదర నాయుడు,చలపతి, నాగార్జున లు శాలవాను కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# అట్టహాసంగా టిడిపి నాయకుల ప్రమాణ స్వీకారాలు

**నందలూరు మేజర్‌న్యూస్:** అట్టహాసంగాగురువారం రాజంపేట ఏబీ చంద్రారెడ్డి గార్డెన్లో టిడిపి మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల క్లస్టర్,కో క్లస్టర్,నియోజకవర్గ అనుబంధ కమిటీలు ప్రమాణస్వీకారాలు నిర్వహించారు. నందలూరు మండలానికి సంబంధించి నందలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా జంగం శెట్టి సుబ్బయ్య ,ప్రధాన కార్యదర్శిగా గొబ్బిలిసుబ్బరాయుడు,మండల క్లస్టర్ ఇంచార్జ్‌గా పసుపులేటి ప్రవీణ్ కుమార్ ,మండల్‌కోక్లస్టర్‌ఇన్చార్జిగా చుక్కా యానది, టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షునిగాజ్యోతిశివ, మైనారిటీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారికి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరివేణుగోపాల్, రాజంపేటటిడిపినియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సమక్షంలో ఎన్నికైన వారికి సన్మానం చేయడం జరిగింది.



# అంకితభావంతో ప్రమాణ స్వీకారాన్ని చేసిన మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా చప్పిడివాళ్ళ పల్లెకు చెందిన చప్పిడి రమేష్ నాయుడును అధిష్టానం బుధవారం రాత్రి ఎంపిక చేసింది దీంతో ఆయన అభిమానులు అర్ధరాత్రి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు అలాగే మండల జనరల్ సెక్రెటరీగా బాగంపల్లి కు చెందిన మైనార్టీ నాయకుడు యూసుఫ్ నుఎంపిక చేశారు.గురువారం రాజంపేట ఏ బి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో అన్ని మండలాల అధ్యక్షులు కార్యదర్శులు రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు పరిశీలకులు చిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ తన తండ్రి మాజీ సర్పంచ్ గా తల్లి మాజీ ఎంపీటీసీ గా రాజకీయ వారసు లుగా తన అన్న మహేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి కష్ట కాలంలో పనిచేసి గుర్తింపు తెచ్చుకున్నామని ప్రజల విశ్వాసంతో అధిష్టానం మద్దతుతో తనకు ఈ మండల అధ్యక్షపదవి వరించిందని దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు న్యాయం చేసి పార్టీని ప్రతిష్ట చేస్తానని అలాగే నాకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులకు మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి భారీగా తరలి వెళ్లిన సుండుపల్లి టిడిపి శ్రేణులు : తన సోదరుడు మహేష్ నాయుడుతో కలిసి రాజంపేటలో ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక వాహనాలలో బాణసంచా కాలుస్తూ భారీగాతెలుగుదేశంనాయకులు కార్యకర్తలు చప్పిడి అభిమానులు తరలివెళ్లారు

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట గ్రామంలో గురువారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు డాక్టర్ అగర్వాల్ దృష్టి హాస్పిటల్ మదనపల్లె సంయుక్తంగా ఏర్పాటు చేశారు.గ్రామస్థుల కోసం నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 70 మంది ప్రయోజనం పొందారు.వీరిలో 20 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించగా 25 మందికి కళ్లజోళ్లు అవసరమని నిర్ధారించారు.కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ దృష్టి హాస్పిటల్ నుండి నిపుణుల బృందం పాల్గొని ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.స్థానికప్రజలుఈశిబిరాన్ని అభినందిస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామస్థులకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు హెచ్ అండ్ ఎస్.విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి,గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మకు హారతినిచ్చిన చమర్తి జగన్ మోహన్ రాజు





**నందలూరు,మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నందలూరు మండలానికి సంబంధించి లేబాక చెరువు నిండుకుండలా నిండి అలుగు పారుతున్న తరుణంలో ఎలైట్ హాస్పిటల్స్ బాలసుబ్రమణ్యం తో కలిసి తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రైతులంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, సొసైటీ చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,సీనియర్ నాయకులు గంటా గోపి,నీటి సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, తిరుపతయ్య, విజయభాస్కర్,సర్పంచి చుక్క యానాది,చుక్కా రామయ్య,పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి స్వాగతం పలికిన ఆవుల మల్లికార్జున

– పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మల్లికార్జున

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గురువారం మదనపల్లికి విచ్చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున ఎంపీకి ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా మల్లికార్జున బాగున్నావా అంటూ ఎంపీ ఆత్మీయంగా పలకరించారు.మదనపల్లి నియోజకవర్గంలో వైయస్ఆర్సీపీ బలోపేతం కోసం నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మదుతో కలిసి చక్కగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రశంసించారు.పార్టీ కార్యక్రమాలు మదనపల్లి నియోజకవర్గంలో బాగా చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు ఎంపీ కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బంజారా, గిరిజన,ఎరుకుల,యానాది,ఇతర ఎస్టీ కులాలను వైఎస్ఆర్సిపి వైపు తిప్పుకునేలాపార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని మల్లికార్జునకు ఎంపీ సూచించారు.



# నాడు మాట ఇచ్చాడు...నేడు నెరవేర్చాడు

– అదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు – టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యస్.ఏ మస్తాన్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాట ఇచ్చాడు.. నెరవేర్చాడు దటీజ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు అంటు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు యస్.ఏ మస్తాన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రశంసల వర్షం కురిపించాడు.గురువారం బెంగళూరు బస్టాండ్ నందు మదనపల్లి జిల్లా కావడంతో సంబరాలు చేసుకున్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్ఏ మస్తాన్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు బెంగళూరు బస్టాండ్ వేదికగా ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి జిల్లా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆయన మాట ఇచ్చి నెరవేర్చుకోవడంతో




నేడు అదే వేదిక మీద ఇలా సంబరాలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత వైసిపి ప్రభుత్వం మదనపల్లిని జిల్లా చేయకుండా కుట్ర రాజకీయాలు చేసిందని,కానీ నేడు వైసిపి పార్టీకి చెందిన వారే మదనపల్లి జిల్లా కావడంతో హర్షం వ్యక్తం చేయడమే కాకుండా, వాట్సాప్, ఫేస్బుక్,స్టేటస్ లలో వారి సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నట్లు తెలియజేశారు.మదనపల్లి ప్రాంత ప్రజలను వైసిపి నాయకులు కించపరిస్తే, తెలుగు దేశం పార్టీ గౌరవించిందనే విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు.ఇప్పటికే ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగింది.హామీలు ఇచ్చి నెరవేర్చి ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.వైసీపీ లాగా వారి వారి సొంత రాజకీయాల కోసం,ప్రజల మనోభావాలను దెబ్బతీయమన్నారు.ప్రజల కోసం వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం అని గుర్తు పెట్టుకోవాలని ఆయన కోరారు.మదనపల్లి జిల్లా కోసం అసెంబ్లీ గళం వినిపించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.